విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 296 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 19 మార్చి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




# నేడు ఉగాది

## ఉగాది వెనుక విశేషాలెన్నో..


### నేడు ఉగాది పర్వదినం

పరాభవ నామ సంవత్సరం వైఫల్యం నుంచి వైభవం వైపు ప్రయాణం

హిందూ సంప్రదాయం ప్రకారం తొలి పండుగ

నేడు ఉగాది పండుగ పర్వదినంపై ప్రత్యేక కథనం

ఉగాది పండుగ హిందువులకు తొలి పండుగగా భావిస్తారు. పాడి పంటలతో కళకళలాడుతూ అందరి ఇంట సౌభాగ్యాలు వర్ధిల్లాలని ఉగాది పండుగను శుభ సూచకంగా భావిస్తారు. తెలుగు సంవత్సరాలు 60 ఉన్నాయి. ప్రభవా విభవతో పాటు ప్రతి సంవత్సరం ఒక నామముతో ఉగాది పండుగ ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం పరాభవ నామ సంవత్సరం యొక్క విశిష్టతను వివరిస్తూ ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస పండగలకు ప్రతిరూపంగా షడ్రుచులకు వేదికగా ఉగాది పండుగ పర్వదినం జరుపుకుంటారు. భారతదేశంలో తెలుగు వారి పండుగలో ఉగాదికి ఒక ప్రత్యేక స్థానం కల్పించింది. ఇది కేవలం క్యాలెండర్ మారే రోజు మాత్రమే కాదు.




## తెలుగు ప్రజలకు చంద్రబాబునాయుడు 'ఉగాది శుభాకాంక్షలు'

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రేపు ఉగాది పర్వదినం నేపథ్యంలో రాజకీయ, సినీ ప్రముఖులు

- మిగతా 2లో




## 'ఎక్స్' సేవల్లో అంతరాయం...

### భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సర్వీసులు డౌన్

- సాంకేతిక సమస్య కారణంగా భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సర్వీసులు డౌన్
- మొబైల్, డెస్క్‌టాప్ వర్షన్‌లలో ఇబ్బందులు తలెత్తినట్లు యూజర్ల నుంచి ఫిర్యాదులు
- రీఫ్రెష్ చేయలేకపోవడం, షేర్ చేసిన లింకులు తెరుచుకోవడంలో ఇబ్బందులు

- మిగతా 2లో

# దివ్యాంగులకు కొత్త శక్తి

- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో నెలకు రూ.2 వేల ఆదా
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- పవన్ కల్యాణ్, లోకేశ్‌లతో కలిసి 'దివ్యాంగ శక్తి'కి శ్రీకారం
- క్యాంప్ కార్యాలయంలో ఆత్మీయ విందు





అమరావతి: దివ్యాంగులు ఎలాంటి ఖర్చు లేకుండా ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించామని, దీని ద్వారా ఒక్కొక్కరికి నెలకు రూ.2 వేల చొప్పున ఆదా అయ్యే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వారి ఆత్మగౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దివ్యాంగ శక్తి పథకాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లతో కలిసి గుంటూరు జిల్లా మంగళగిరిలో బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో.. చంద్రబాబు, లోకేశ్ వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సీఎం లబ్ధిదారులతో

- మిగతా 2లో



## త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం

- పార్లమెంటులో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన అశ్వినీ వైష్ణవ్
- జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నిమాయకాలు పూర్తయినట్లు వెల్లడి
- జోన్ ప్రధాన కార్యాలయం భవనం పునాది పనులు పూర్తయ్యాయన్న కేంద్రమంత్రి

దిల్లీ: త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఆయన పార్లమెంట్‌లో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయ్యాయని వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయ భవనం పునాది పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని వివరించారు.

- మిగతా 2లో

- తాడేపల్లిలో పేద ముస్లిం కుటుంబంతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి లోకేశ్
- జోరువానను సైతం లెక్కచేయకుండా షేక్ అమీర్ ఇంటిని సందర్శించిన మంత్రి
- కుటుంబానికి కొత్త ఇల్లు నిర్మించి ఇస్తానని భరోసా
- మంగళగిరిలో త్వరలో మరో 2000 ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని వెల్లడి
- ప్రజలకు మేలు చేసేందుకే దేవుడు అవకాశం ఇచ్చారని వ్యాఖ్య

## జోరువానలో పేద ముస్లిం ఇంటికి మంత్రి లోకేశ్... అక్కడే ఇఫ్తార్ విందు

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి పట్టణం, పోలకంపాడులో నివసిస్తున్న షేక్ అమీర్ అనే పేద ముస్లిం యువకుడి ఇంటికి ఆకస్మికంగా వెళ్లారు. జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ ఆయన పర్యటనను ఆపలేదు. అమీర్ కుటుంబసభ్యులతో

- మిగతా 2లో



## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్



- తమకు తాముగా దేశం విడిచి వెళ్తే రూ.2.40 లక్షలు!
- స్వదేశానికి ఉచిత విమాన ప్రయాణ సౌకర్యం కూడా
- బలవంతపు బహిష్కరణ ఖర్చు తగ్గించుకునేందుకే ఈ కొత్త విధానం
- గౌరవంగా వెళ్లకపోతే అరెస్ట్ తప్పదని అధికారుల హెచ్చరిక

- మిగతా 2లో

## రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు

మీకోసం భవిష్యత్తు ఎదురుచూస్తుంటుంది

పార్లమెంటు ఓ సార్వత్రిక విశ్వవిద్యాలయం

రాజ్యసభలో ప్రధాని మోదీ

పదవీ విరమణ చేయనున్నవారికి వీడ్కోలు

దిల్లీ: ఫుల్‌స్టాప్ అనేది రాజకీయాల్లో ఉండదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. ఈ ఏడాది ఏప్రిల్-జులై మధ్య పదవీవిరమణ చేయబోతున్న 59 మంది రాజ్యసభ సభ్యులకు బుధవారం ఎగువసభలో వీడ్కోలిచ్చారు. వీరు అందించిన సేవల్ని ప్రధాని కొనియాడుతూ.. పార్లమెంటు అనేది

- మిగతా 2లో



# ఉగాది వెనుక విశేషాలెన్నో..

తెలుగు వారి పండుగల చిట్టాలో ఉగాది ముఖ్యమైనది. పూర్వ కాలంలో దీనినే 'యుగాది'గా పిలిచేవారు. అంటే యుగానికి ఆదిగా దీనికి నిర్వచనం. ఆంగ్ల సంవత్సరాది జనవరి ఒకటిన ప్రారంభం అవుతుండగా, మన తెలుగు సంవత్సరాది చైత్ర మాసంలో ప్రారంభమవుతుంది. సాధారణంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో వచ్చే ఈ పండుగతో కొత్త సంవత్సరం ప్రారంభం కావడంతో పాటు వరుసగా పర్వదినాలు వస్తాయి. రానున్న సంవత్సరాన్ని పరాభవ నామ సంవత్సరంగా వ్యవహరిస్తారు. శిశిరంలో మోడైపోయిన చెట్లన్నీ వసంతంలో చిగుళ్లు తొడిగి కొత్త సింగారాలొలుకుతుంటాయి. రుతువుల్లో మొదటిదైన వసంతం మనోహరమైనదీ, ఆహ్లాదకరమైనదీ. వసంత రుతువు తానే అన్నాడు శ్రీకృష్ణుడు. అలాంటి వసంతంలో వచ్చే తొలి మాసం చైత్రం. తిథుల్లో తొలి గౌరవం పాడ్యమిది. బ్రహ్మ సృష్టి ఆరంభించినది ఈ చైత్ర శుద్ధ పాడ్యమి నాడే అంటోంది బ్రహ్మపురాణం. రామ పట్టాభిషేకం జరిగిందీ, శ్రీకృష్ణుడు తన అవతారాన్ని చాలించిందీ, కలియుగం ప్రారంభమైందీ ఆ రోజేనని పండితులు చెబుతారు.

ఖగోళ, జ్యోతిష శాస్త్రవేత్త వరాహమిహిరుడి అంచనాల ప్రకారం చైత్రమే తొలి మాసం. ఆ రోజే తొలి పంచాంగాన్ని జనజీవన స్రవంతికి అంకితం చేశాడాయన. విక్రమార్కుడూ, ఆంధ్రరాజుల చక్రవర్తి శాలివాహనుడూ సింహాసనాన్ని అధిష్ఠించిందీ ఈ చైత్ర శుద్ధ పాడ్యమినాడే. ఇన్ని ప్రత్యేకతలున్నాయి కాబట్టే చాంద్రమానాన్ని అనుసరించే తెలుగు, కన్నడ, మహారాష్ట్ర ప్రజలు చైత్ర శుద్ధ పాడ్యమినే నూతన సంవత్సర ఆరంభ దినంగా, కొత్తదనానికి ప్రారంభంగా భావించి పండగ జరుపుకొంటారు. ఉత్కంఠ గొలిపే సంవత్సర ఫలితాలను, కందాయ ఫలాలను పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకోవడం ఉగాది నాటి ముఖ్య వేడుక. కొత్త చిగుళ్లతో, రంగురంగుల పూలతో, పరిమళాల పన్నీరుతో కొమ్మకొమ్మకీ మామిడి తోరణాలు, కోయిల పాటలు వసంతానికి పచ్చని గురుతులై ప్రాణికోటికి శుభం పలుకుతున్నాయి. షడ్రుచుల ప్రసాదం కోసం మామిడి పిందెలు, వేపపూతలు సిద్ధంగా ఉన్నాయి.

అన్ని రుచులు సమానంగా ఆస్వాదించాలనీ, అన్ని అనుభవాలు కలిస్తేనే సంపూర్ణ జీవితమనే సందేశాన్ని ఉగాది పచ్చడి మానవాళికి అందిస్తోంది. సంవత్సరమంతా జీవితంలో ఏర్పడే కష్టనష్టాలు, సుఖ సంతోషాలను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలనే తాత్విక సందేశం ఉగాది పండుగలో ఉంది.

**ఉగాది పండుగ నాడు తప్పక ఆచరించాల్సినవి...!**

ఉగాది.. తెలుగు ప్రజల కొత్త ఏడాదికి ప్రారంభం. చైత్ర మాస శుద్ధ పాడ్యమి రోజున జరుపుకునే ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ రోజున చేసే పనులు ఏడాది మొత్తం జీవితంపై ప్రభావం చూపిస్తుందని పెద్దలు, పండితులు చెప్తారు. అందుకే ఉగాది రోజు కొన్ని శుభకార్యాలు చేయడం ఆచారంగా ఉంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.

ఉగాది రోజున కొన్ని ప్రత్యేకమైన పూజలు, సాంప్రదాయాలు చేయడం వల్ల ఆ ఏడాది మొత్తం శుభంగా ఉంటుందనేది భక్తుల నమ్మకం.

ప్రభాత వేళే మేల్కొనడం – బ్రహ్మ ముహూర్తంలో లేచి, తైలస్నానం (నువ్వుల నూనెతో స్నానం) చేయడం శ్రేయస్కరం.

కొత్త బట్టలు ధరించడం – కొత్త ఆరంభానికి సంకేతంగా, ఈ రోజు అందరూ కొత్త బట్టలు ధరించి ఉగాదిని ఆహ్వానిస్తారు.

వేప పచ్చడి సేవించడం – తీపి, చేదు, కారం, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచులను కలిపి తయారుచేసిన ఉగాది పచ్చడి జీవితంలోని అనేక అనుభవాలను సూచిస్తుంది. ఇది ఆరోగ్యానికి మంచిది.

పంచాంగ శ్రవణం – ప్రతి ఉగాది రోజున కొత్త సంవత్సర ఫలితాలను తెలుసుకునేందుకు పండితుల ద్వారా పంచాంగ శ్రవణం చేయడం ఉత్తమం.

మినపప్పు , కందిపప్పు, శెనగపప్పుతో చేసిన పదార్థాలు స్వీకరించాలి, స్వయంపాకంగా దానం ఇవ్వాలి.

**బ్రాహ్మణులకు దానము ఇవ్వాలి.**

కుదిరితే అన్నదానం చేయాలి. జలదానం చేయాలి.

తల్లిదండ్రులకు భక్తితో నమస్కరించాలి, భార్యను ప్రేమతో చూచి కుదిరితే గాజులు కొనిచ్చి /కొనిపెట్టి , కుంకుమ బొట్టు పెట్టి ఆమెను దేవతగా భావించాలి. తద్వారా పార్వతీదేవి యొక్క ఆశీస్సులు పొందగలము.

గురువునకు ఉగాదినాడు 3 ప్రదక్షిణలు చేసినవారు, 3 సార్లు భూప్రదక్షిణ చేసిన ఫలితం పొందుతారు.

లక్ష్మీదేవిని పూజించి వ్యూహలక్ష్మీ మంత్రమును జపించుకోవటం, ఈశ్వరునికి అభిషేకం చేసుకోవటం శ్రేష్ఠం.

పంచాంగ శ్రవణం చేయండి, కుదిరితే పంచాంగం లేక మంచి పుస్తకాలు దానం చేయడం మరింత ఉత్తమం. ఆలా చేస్తే పిల్లల యొక్క విద్య వృద్ధి చెశీదుతుంది.

**పసుపు కుంకుమలు దానం ఇవ్వండి.**

బూరెలతో కూడిన భోజనము చేస్తే భూరి సంపదలు ఇస్తాడు పరమాత్మ.

కోపం వదిలి, అన్నీ మంచి పలుకులు పలుకుదాము, ఈ నూతన సంవత్సరం సకల శుభాలను పొందుదాం...

ఇవేగాక చాలామంది ఉగాది పండుగ నాడు ఇంటిపై కాషాయ ధ్వజం ఎగురవేయడం వంటివి చేస్తుంటారు. ఇలా ఎందకు చేస్తారు దాని వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక రహస్యాలు ఏంటంటే.

**విజయ ప్రతీకగా..**

నూతన సంవత్సర ఆరంభం (విజయ ప్రతీక)... తెలుగు రాష్ట్రాలలో ఉగాదిని నూతన సంవత్సరంగా జరుపుకుంటాం. పురాణాల ప్రకారం, ఈ రోజే బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించాడని నమ్ముతారు. కాషాయ రంగు త్యాగానికి, పవిత్రతకు, ధర్మానికి చిహ్నం. కొత్త సంవత్సరం అంతా ధర్మబద్ధంగా, విజయవంతంగా సాగాలని కోరుకుంటూ ఇంటిపై ధ్వజాన్ని ఎగురవేస్తారు.

**చారిత్రక నేపథ్యం (విజయ సంకల్పం)...**

చారిత్రక కోణంలో చూస్తే, ఈ రోజును విజయ దినంగా కూడా భావిస్తారు. శాలివాహన చక్రవర్తి శకులను జయించి 'శాలివాహన శకం' ప్రారంభించిన శుభసందర్భం ఇది. ధ్వజం అనేది విజయానికి గుర్తు. ప్రతి ఇంటిపై ఈ జెండాను ఉంచడం ద్వారా ఆ కుటుంబం రక్షణ, ఐక్యతను చాటుతారు.

ఆధ్యాత్మిక అర్థం... కాషాయం అంటే సూర్యోదయ కిరణాల రంగు. ఇది చీకటిని (అజ్ఞానాన్ని) తొలగించి వెలుగును (జ్ఞానాన్ని) ప్రసాదించే రంగు. హిందూ సంప్రదాయంలో జెండాను 'కేతువు' అని పిలుస్తారు. ఇంటి పైన జెండా ఎగురవేయడం వల్ల దుష్టశక్తులు దరిచేరవని, దైవ రక్షణ ఉంటుందని భక్తుల నమ్మకం.

**పండుగ అలంకరణలో భాగం...**

సాధారణంగా ఉగాదినాడు గుమ్మాలకు మామిడి తోరణాలు, వేప రెమ్మలతో పాటు ఇంటి కప్పు పైన లేదా బాల్కనీలో కాషాయ జెండాను కడతారు. ఇది ఇంటికి ఒక పవిత్రమైన రూపాన్ని ఇస్తుంది. ధ్వజం కట్టేటప్పుడు జెండా శుభ్రంగా, చిరగకుండా ఉండాలి.

సాధారణంగా దీనిపై 'ఓం' కారము లేదా హనుమంతుడి చిహ్నం ఉంటుంది. జెండాను ఎత్తైన ప్రదేశంలో గాలికి రెపరెపలాడేలా కట్టడం శుభప్రదంగా భావిస్తారు.

# దివ్యాంగులకు కొత్త శక్తి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. దివ్యాంగశక్తి పథకం తనకు ఎంతో సంతృప్తి, సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా 12.75 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. వీరికి రూ.500 ఉండే పింఛను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నట్లు వెల్లడించారు. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదేనన్నారు. తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల చొప్పున పింఛను ఇస్తున్నట్లు వెల్లడించారు.

**మున్ముందు మరిన్ని కార్యక్రమాలు**

'గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశాం. వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ట్రైసైకిళ్లు, టూ వీలర్లు అందించాం. భవిష్యత్‌లో వారికి మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తాం. ఎక్కువ సమస్యలు ఎదుర్కొనే దివ్యాంగులకు అండగా నిలబడేలా ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పులు చేసినా, కేంద్రం నుంచి నిధులు తెచ్చినా పేదల సంక్షేమం కోసమే. దివ్యాంగులకు క్రీడలు కూడా నిర్వహించాం. ఉత్సాహంగా ముందుకొస్తే జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వెళ్లేలా శిక్షణ ఇస్తాం.

**ఖర్చు లేకుండా ప్రయాణించండి**

దివ్యాంగులు తమ పనులు, అవసరాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ప్రయాణించొచ్చు. ఇప్పటికే మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ద్వారా 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు కలగనుంది. ఈ పథకంపై మీ అందరి స్పందన.. మాకు మరింత ఉత్సాహాన్ని, సంతోషాన్ని ఇస్తోంది' అని సీఎం చెప్పారు. దివ్యాంగుల సమస్యలపై పోరాడే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరరావులను అభినందిస్తున్నట్లు తెలిపారు.

**గత ప్రభుత్వంలో అనర్హులకూ పింఛన్లు**

'గత ప్రభుత్వం దివ్యాంగుల పేరుతో అంతా బాగున్నవారు కూడా పింఛన్లు, ఉద్యోగాలు పొందారు. 2024లో కూటమి అధికారంలోకి రాకపోయి ఉంటే, దివ్యాంగుల పింఛన్లు పెరిగేవి కాదు. దివ్యాంగ శక్తి పథకం వచ్చేదీ కాదు. జరిగిన మంచిని పది మందికీ చెప్పాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ధ్రువపత్రాల పరిశీలన జరిపించాలి: దివ్యాంగులు**

దివ్యాంగుల ముసుగులో కొందరు పింఛన్లు పొందుతున్నారని, తప్పుడు ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందుతున్నారని.. వీటిపై పరిశీలన చేయించాలని పలువురు దివ్యాంగులు కోరారు. విందు సందర్భంగా పలువురు దివ్యాంగులు చంద్రబాబు, లోకేశ్‌ల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. ప్రభుత్వ చేయూత తమకు కొత్త ఉత్సాహాన్నిస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

**ఏటా రూ.207 కోట్ల వ్యయం**

దివ్యాంగ శక్తి పథకం కింద దివ్యాంగుల ఉచిత ప్రయాణానికి ఖర్చయ్యే రూ.207 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుంది.

ఆర్టీసీలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ఈ పథకాన్ని ప్రారంభించారు. గతంలో 1.71 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులు (ఎస్కార్ట్స్) 33,800 మంది 50 శాతం రాయితీతో బస్సుల్లో ప్రయాణించేవారు. ఇప్పుడు 11.15 లక్షల మంది దివ్యాంగులు ఉచితంగా, 1.60 లక్షల మంది సహాయకులు 50 శాతం రాయితీతో ప్రయాణించేందుకు అవకాశం కల్పించారు.

# రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు

-మొదటిపేజీ తరువాయి

సార్వత్రిక విశ్వవిద్యాలయమని చెప్పారు. పదవీ విరమణ చేస్తున్నవారు దేశానికి సంబంధించిన అంశాల్లో క్రియాశీలంగా ఉండాలని కోరారు. "..ఇలాంటి వీడ్కోలు కార్యక్రమాలు మనలో విభేదాలు సమసిపోయేలా చేస్తాయి. ఇలాంటి సందర్భాల్లో మనం భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి ఉమ్మడి భావాలను పంచుకుంటాం. రిటైరవుతున్నవారి జీవితం ఇక్కడితో ముగిసిపోయినట్లు కాదు. వారికీ భవిష్యత్తు ఉంటుంది. వారి అనుభవం, సేవలు దేశానికి ఎప్పటికీ గుర్తుంటాయి. రిటైరవుతున్న మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, విపక్షనేత మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధిపతి శరద్‌పవార్‌లు దిగ్గజాలు. వీరు తమ జీవితాల్లో సగభాగాన్ని పార్లమెంటరీ కార్యకలాపాలకే వెచ్చించారు.. ఎంతో అంకితభావంతో సభకు హాజరవుతూ వస్తున్నారు. కొత్త సభ్యులకు ఇది స్ఫూర్తినిస్తుంది. ఇంతకాలం పాటు కొనసాగడం చిన్న అంశం కాదు. డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఎంతో మృదువుగా మాట్లాడే వ్యక్తి అయినా కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. దేశం నలుమూలలా ఆయన పర్యటిస్తూ, యువతరంతో ముచ్చటిస్తూ, వారిలో చైతన్యం రగిలించేందుకు పాటుపడ్డారు. కేంద్ర మంత్రి రాందాస్ అఠావలె ఎవర్‌గ్రీన్ నేత. నిరంతరం మీడియా కళ్లు మనపై ఉండటం మూలాన సభలో ఛలోక్తులు, హాస్యభరిత ఘటనలు తగ్గాయి" అని మోదీ చెప్పారు.

**రెండు సభల విధానంతో మేలు**

పార్లమెంటులో రెండుసభలు ఉండటం వల్ల ఒక అంశంపై రెండో అభిప్రాయం తెలుసుకునేందుకు వీలవుతూ ప్రజాస్వామ్యంలో నిర్ణాయక ప్రక్రియను బలోపేతం చేస్తోందని మోదీ అన్నారు. కుటుంబంలోనైనా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు సభ్యులంతా కూర్చొని ఏకాభిప్రాయాన్ని సాధిస్తారని చెప్పారు. ఆరేళ్ల పదవీకాలంలో పలువురు సభ్యులు పార్లమెంటు పాత, కొత్త భవనాల్లో సేవలు అందించారని గుర్తుచేశారు. పార్లమెంటులో అనుభవం ఎంతో విస్తారమైనదని పేర్కొన్నారు. 20 రాష్ట్రాలకు చెందిన 59 మంది సభ్యుల పదవీకాలం రాబోయే నాలుగు నెలల్లో ముగుస్తోందని, వారిలో 9 మంది మహిళలని రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. పదవీ విరమణను కొత్త బాధ్యతలకు నాందిగా చూడాలన్నారు.

**దేవెగౌడ మమ్మల్ని ప్రేమించారు.. మోదీని పెళ్లి చేసుకున్నారు: ఖర్గే**

ఖర్గే మాట్లాడుతూ– దేవెగౌడతో తనకు 54 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోరు, విరమించుకోరు. నేను దేవెగౌడతో చాలాకాలం పనిచేశాను. ఆ తర్వాత ఏమైందో తెలియదు. ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు" అని చమత్కరించారు. ఆ మాటలకు ప్రధాని కూడా నవ్వులు చిందించారు. కాంగ్రెస్‌తో తనకు జరిగింది 'బలవంతపు పెళ్లి' అని, ఆ బంధంలో హింస కారణంగా 'విడాకులు' తీసుకోవాల్సి వచ్చిందని దేవెగౌడ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై తానూ అంతే సరదాగా స్పందిస్తున్నానన్నారు. 'కాంగ్రెస్ కూటమిని నేను వదిలేయలేదు. వాళ్లే నన్ను వదిలి వెళ్లిపోయారు. విడాకులు తీసుకునే పరిస్థితి తెచ్చి మరింత సుస్థిర కూటమిని ఎంచుకునేలా చేశారు' అని చురక అంటించారు.

# అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) 'ఎగ్జిట్ బోనస్'గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కొత్త విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా భారీ ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఒక వలసదారుడిని బలవంతంగా అరెస్ట్ చేసి, దేశం నుంచి పంపడానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకానికి కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని తెలిపింది. ఇది అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేస్తుందని వివరించింది. అయితే, ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. "గౌరవంగా వెళ్లిపోండి, లేదంటే మేమే పట్టుకుని అరెస్ట్ చేస్తాం. అప్పుడు మళ్లీ అమెరికాలో అడుగుపెట్టలేరు" అని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పష్టం చేశారు. గతంలో 1,000 డాలర్లుగా ఉన్న ఈ బోనస్‌ను, ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 2,600 డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఈ విధానంలో సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# 'ఎక్స్' సేవల్లో అంతరాయం...

ప్రముఖ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' సేవల్లో అంతరాయం ఏర్పడింది. చాలామంది యూజర్లు టైమ్ లైన్‌ను స్క్రోల్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఇబ్బందిని ఎదుర్కొన్నారు. సాంకేతిక సమస్య కారణంగా భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సర్వీసులు డౌన్ అయినట్లు తెలుస్తోంది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, రాత్రి ఎనిమిది గంటల నుంచి సేవలకు అంతరాయం ఏర్పడింది. మొబైల్, డెస్క్‌టాప్ వర్షన్‌లలో ఈ ఇబ్బందులు తలెత్తినట్లు యూజర్ల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. రీఫ్రెష్ చేయలేకపోవడం, షేర్ చేసిన లింకులు తెరుచుకోకపోవడం, కొత్త పోస్టులలో సమస్యలు ఎదుర్కొన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. హైదరాబాద్ సహా దేశంలోని వివిధ నగరాల నుంచి కూడా ఫిర్యాదులు వచ్చాయి.

# తెలుగు ప్రజలకు చంద్రబాబునాయుడు 'ఉగాది శుభాకాంక్షలు'

-మొదటిపేజీ తరువాయి

తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అలాగే తాము తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. "షడ్రుచుల సమ్మేళనం, పరవశింపచేసే వసంతకాల ఆగమనం, అన్నింటినీ మించిన ఆనందం, భావి జీవితంపై ఆశ రేకెత్తించే శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికి శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగు తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మీరు, మీ కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మీ ఆశలు, ఆకాంక్షలు తీరి, జీవన సాఫల్య ప్రయోజనాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో పేదరికం లేని సమ సమాజ నిర్మాణం కోసం మనం తలపెట్టిన పీ4 తో పాటు, వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందరూ అందిపుచ్చుకుని పురోగమించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' విజయవంతంగా ముందుకు సాగాలని అన్నారు.

# జోరువానలో పేద ముస్లిం ఇంటికి మంత్రి లోకేశ్... అక్కడే ఇఫ్తార్ విందు

-మొదటిపేజీ తరువాయి

కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విజయవాడలోని ఓ ప్రైవేట్ కంపెనీలో లోన్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న షేక్ అమీర్ ఇంటికి మంత్రి లోకేశ్ చేరుకోగానే, ఆయన కుటుంబసభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ ధరించిన లోకేశ్, కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి కూర్చుని ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "ప్రజలకు మేలు చేసేందుకే దేవుడు చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కల్పించాడు. నేను ప్రతి ఏటా బాధ్యతగా ఒక ముస్లిం సోదరుడి నివాసానికి వెళ్లి ఇఫ్తార్‌లో పాల్గొంటాను. మంగళగిరి ప్రజలు 53 వేల మెజారిటీ అడిగితే 91 వేల మెజారిటీ ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు. ఇప్పటికే 3,000 ఇళ్ల పట్టాలు అందించామని, త్వరలోనే మరో 2,000 ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని తెలిపారు. అమీర్ తండ్రి, లారీ డ్రైవర్ అయిన షేక్ అన్వర్ తమ కుటుంబ పరిస్థితులను మంత్రికి వివరించారు. తాము నివసిస్తున్న ఇల్లు ఇరుకుగా ఉందని, వర్షం వస్తే కారుతోందని, పాత రేకుల ఇంటి స్థానంలో కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన లోకేశ్, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, కొత్త ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పవిత్ర మాసంలో తమ ఇంటికి మంత్రి రావడంతో పాటు సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో అమీర్ కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వారికి రంజాన్ బహుమతిని అందజేసి తిరుగుపయనమయ్యారు.

# నూకాంబికా అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి.

- 15 కోట్ల వ్యయంతో అద్భుతంగా నూతన ఆలయ నిర్మాణం.
- అనకాపల్లి వాసుల కోరిక మేరకు రాష్ట్ర పండుగగా నూకాంబికా అమ్మవారి జాతర.

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి18:** ఉత్తరాంధ్రవాసుల ఇలవేల్పు, అనకాపల్లి నూకాంభిక అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేశ్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి ప్రభుత్వం తరపున నూకాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు రూ.15 కోట్ల వ్యయంతో నూతన ఆలయ నిర్మాణ చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఘనకీర్తి కలిగిన అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తి చేయడంతో పాటుగా, నేడు తొలి అమావాస్య సందర్భంగా నిర్వహించే జాతరలో పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు నేడు అధికారికంగా జాతర నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు అద్భుత మైన ఏర్పాట్లు చేసిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలవాలి. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషికి అమ్మవారి ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం తాకాశి వీధిలో గల చిన్న నూకాంబిక అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎల్.సుధారాణి, ఆలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీధర్, ఆలయ చైర్మన్ నాగ శ్రీను, రాష్ట్ర గృహ నిర్మాణ, గవర , అర్బన్ ఫైనాన్, కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, మళ్ల సురేంద్ర, పీలా గోవింద సత్యన్నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీశ్వర రావు, టీడీపీ సీనియర్ నేత దాడి రత్నాకర్, పెద్ద ఎత్తున భక్తులు, తదితర నాయకులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం దివ్యాంగ శక్తి పథకం.








- త్వరలోనే దివ్యాంగుల స్వయం ఉపాధికి కార్పొరేషన్ రుణాలు.
- అనకాపల్లిలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో ఇంచార్జి మంత్రి కొల్లు.

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 18:** దివ్యాంగులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లోనే కార్యరూపం లోకి తీసుకొచ్చి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం చాటుకుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం అనకాపల్లి ఆర్టీసీ డిపోలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగులతో బస్సు రిబ్బన్ కట్ చేయించారు. బస్సులో ప్రయాణించి, ప్రయాణికులకు టికెట్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎంతో అభిమానం. గతంలో దివ్యాంగులకు పెన్షన్ రూ.500 ఉంటే దాన్ని రూ.3,000 చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దే అన్నారు. వైసీపీ ప్రభుత్వం సాధారణ పెన్షన్ మాదిరిగానే అమలు చేశారు. కానీ కూటమి అధికారం లోకి వచ్చాక ఏకంగా రూ.6,000కు పెంచమన్నారు. మహిళలకు ఇస్తున్నట్లుగానే దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని దివ్యాంగ దినోత్సవం రోజున ప్రతిపాదించగా రెండు నెలల్లోనే అమలు చేసి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. సహాయకులకు కూడా 50 శాతం రాయితీ కల్పించడం గొప్ప విషయమన్నారు. దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఉన్న అవకాశాలను మెరుగుపరచు కోవాలని సూచించారు. గతంలో ట్రై సైకిల్స్ అందించాం. ఇప్పుడు బ్యాటరీతో కూడిన ట్రై సైకిల్స్ అందిస్తున్నాం. గతంలో దివ్యాంగ కార్పొరేషన్ నుండి స్వయం ఉపాధి రుణాలు కల్పిస్తే, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. వాటిని మళ్లీ బలోపేతం చేస్తాం, స్వయం ఉపాధి రుణాలు అందించి ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందిస్తాం అన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నాం. సుమారు 64 లక్షల మందికి ఇంటి వద్దనే పెన్షన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు అమలు చేస్తున్నామన్నారు. రాష్టంలో అనేక సంక్షేమ పథకాలతో పాటుగా అభివృద్ధి చేస్తున్నాం. గత ఐదేళ్లు రోడ్ల పై ప్రయాణమంటే భయపడే పరిస్థితి నుండి, గుంతలు లేని రోడ్లను సాకారం చేసి చూపించమన్నారు. అనకాపల్లి జిల్లాను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్గా మార్చబోతున్నాం అన్నారు. సుమారు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో అర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్కు శంకుస్థాపన చేస్తున్నామని. ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే, కూటమి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు కోసం కేంద్రం నుండి వేల కోట్ల నిధులు తీసుకొచ్చి అస్తిత్వాన్ని కాపాడుకున్నాం. అదే స్ఫూర్తితో అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా దివ్యాంగులు రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడి కైనా ఉచితంగా ఐదు రకాల బస్సు సర్వీసులో ప్రయాణించవచ్చునని, దేశం లోనే ప్రప్రదంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ డిపో నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బస్సులో దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

అనంతరం కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకం పై లబ్దిదారులతో మాట్లాడిన కలెక్టర్. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వి. ప్రవీణా, రాష్ట్రా గృహ నిర్మాణం, గవర, అర్బన్ ఫైనాన్స్, గ్రామీణ అభివృద్ధి, కొప్పల వేలమ కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, పీలా గోవిందా సత్యనారాయణ మల్ల సురేంద్ర, ప్రగఢ నాగేశ్వర రావు, పి వి జి కుమార్, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, టీడీపీ నాయడు దాడి రత్నాకర్, ఆర్టీసీ సిబ్బంది, పెద్ద ఎత్తున దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన సునీత

**ధర్మవరం, పెన్ సత్తా, మార్చి 18:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని దివ్యాంగులకు ఈరోజు నుంచి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చారు. బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం ఏపీఎస్ఆర్టీసీ బస్సు డిపో నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు నాగూర్ ఉమర్ (స్టాలిన్), అధికారులు, దివ్యాంగులు, నాయకులు, పాల్గొని ప్రారంభిచడం జరిగింది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికల హామీ కాకపోయినప్పటికీ దివ్యాంగుల పట్ల ఉన్న ప్రత్యేక గౌరవం, బాధ్యతతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందించారని కొనియాడారు. ఈ పథకం దివ్యాంగుల జీవితాల్లో ఒక కొత్త ఆశను నింపుతుందని, వారి స్వావలంబనను పెంచుతుందని తెలిపారు. ఈ పథకాన్ని దివ్యాంగులు అందరూ వినియోగించు కావాలని సునీత కోరారు.





# నూకాంబికను దర్శించుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు




**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 18:** తాకాశి వీధి పుట్టలో స్వయంభూగా వెలసిన నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం, సందర్భంగా బుధవారం రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అమ్మవారి దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాశి రాజేష్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాశి కిషోర్, తాకాసి కన్నబాబు (చిన్ని), హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాత బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, తాకాశి వీధి పెద్దలు, తాకాశి సత్యం దొర, తాకాశి నాగేశ్వరరావు, తాకాశి విశ్వేశ్వరరావు, అదట రమణబాబు, తాటి రామకృష్ణ, శ్రీరామదాసు గోవిందరావు, పలక చంటి, కారుకుండి కన్నారావు, ఉత్సవ కమిటీ మెంబర్స్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం.

- సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు.
- వాడపాలెంలో హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు.





**కొత్తపేట, పెన్ సత్తా, మార్చి 18:** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం వాడపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూలును ఎమ్మెల్యే సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించారు. మెనూ అమలు, నాణ్యత పరిశీలించారు. ఆహారం నాణ్యత ఎలా ఉంటోంది? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రశ్నించగా వారు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల తల్లి తండ్రులకు ఫోన్ చేసి భోజనం ఏలా ఉంటుంది అని తెలుసుకున్నరు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి, తన ప్లేట్ తానే శుభ్రం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యాన్నధాత్రిగా ఖ్యాతి పొందిన డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్య మైన ఆహారం, రుచికర మైన పదార్థాలతో వడ్డిస్తున్నట్లు తెలిపారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయటం ద్వారా విద్యార్థులకు పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం ఇవ్వడం ఈ ప్రభుత్వం లోనే జరిగిందన్నారు.

# దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం నింపే దిశగా ప్రభుత్వ చర్యలు.

* దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత.






**పెనుకొండ, పెన్ సత్తా, మార్చి 18:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ లోని బస్టాండ్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం పెనుకొండ బస్టాండ్ నుంచి క్యాంపు కార్యాలయం వరకు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. తదనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి సవిత. ఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ
అభివృద్ధితో పాటు సమాజంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాల ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా దివ్యాంగులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ సౌకర్యంతో విద్య, ఉపాధి, వైద్య సేవలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతోందన్నారు. దివ్యాంగులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడం కోసం నెలవారీ పెన్షన్‌ను రూ.4 వేల నుండి రూ.6 వేల వరకు పెంచినట్లు చెప్పారు. రాష్ట్రం లోని సుమారు 11.16 లక్షల మంది దివ్యాంగులకు ఈ పెన్షన్ అందుతుండగా, దీని పై ప్రభుత్వం ఏడాదికి రూ.207 కోట్లకు పైగా వ్యయం చేస్తున్నట్లు వెల్లడించారు. అంతే కాకుండా, దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు విస్తరించాయని తెలిపారు. ఇప్పటికే 21 వేల మందికి పైగా దివ్యాంగులు ఈ అవకాశాలను వినియోగించుకున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కూడా విస్తృతంగా జరుగుతోంది. వీల్ చెయర్లు, ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు వంటి పరికరాలను అందజేస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తూ దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. నాన్-స్టాప్, ఇంటర్-స్టేట్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వడం ద్వారా ప్రయాణ సౌకర్యాలను మరింత విస్తరించినట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలో దివ్యాంగులకు గౌరవప్రదమైన స్థానం కల్పించడమే లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందరావు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మని దర్శించుకున్న పంచకర్ల




**పెందుర్తి, పెన్ సత్తా, మార్చి 18:** జీవీఎంసీ 88 వ వార్డు కోటనరవ గ్రామ దేవత నూకాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.

పెందుర్తి నియోజకవర్గం, జీవీఎంసీ 88 వ వార్డు కోట నరవ ప్రాంతం ఆరాధ్య దైవంగా పూజింపబడుతున్న నూకాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని, నూకాలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన పంచకర్ల రమేష్ బాబు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 88 వ వార్డు సీనియర్ నాయకులు ఇందల రమణ, ఏఎంసీ డైరెక్టర్ గల్లా శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఇల్లపు శ్రీనివాసరావు, గ్రామ జనసేన పార్టీ నాయకులు శరగడం సింధు, గణేష్, మల్లి బాబు, కర్రి నరేష్, డి అప్పారావు, ఎల్లపు అనిల్, స్థానిక నాయకులు దాడి నూకరాజు, పైడ్రాజు, చల్లా శ్రీనివాసరావు, చిదగం సూరిబాబు, ముత్త అర్జున్, శివ, బర్రెడ్డి ప్రసాద్, గోపి, మడక బంగారు రాజు, చిన్నారావు, హరీష్ మొదలగు వార్డు ఉమ్మడి ఎన్ డి ఏ మహా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

# జిల్లా పరిషత్ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ




* విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే.
* అన్నదాతల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

**బాపులపాడు, పెన్ సత్తా, మార్చి 18:** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ తీరును, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాల మెనూను పరిశీలించడమే కాకుండా, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరీక్షించారు. వంటశాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను, పరిశుభ్రతను తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాముఖ్యతనిస్తూ వంట గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సాధారణంగా మిడ్ డే మిల్స్ ఉదయం 10:30 గంటల ప్రాంతంలో సిద్ధం కావాల్సి ఉండగా, 12 గంటల తర్వాత ఎందుకు పెడుతున్నారని ఆయన ఆరా తీశారు. దీని పై విద్యార్థులు స్పందిస్తూ, తామే మధ్యాహ్నం 12 గంటలకే భోజనం చేస్తామని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే, వారు చదువులో రాణించాలని, ఉన్నత మైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కష్టపడాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ అదే గ్రామంలో రైతన్న మీ కోసం వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక రైతులతో నేరుగా సమావేశ మై వారి సాగు కష్టాలను, క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అన్నదాతల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు ఖాతాలో నేరుగా నగదు జమ చేసే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని, రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం ఎఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వర రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్, క్లస్టర్ ఇన్చార్జి కలపాల కుమార్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, వేములపల్లి శ్రీనివాస రావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, మొవ్వ వెంకటేశ్వర రావు, వేగిరెడ్డి పాపారావు, యూనిట్ ఇన్చార్జి గుడివాడ విజయానంద్, చింతల వెంకట అప్పారావు, ఈడే నారాయణ, కొనగళ్ళ దుర్గారావు, బాణావతుల ఆదియ, తిరివీధుల మరియదాసు, కలపాల రాధాకృష్ణ, కొమ్మారెడ్డి రాజేష్, చిన్నాల లక్ష్మీనారాయణ, యనమదల సుధాకర్, తొమ్మండ్రు వంశీ, చల్లగుల్ల లోకేశ్వరరావు, కర్ర ప్రసాద్ పాల్, మండాది రవీంద్ర, రాజులపాటి నాగరాజు, సొంగా భాస్కర్, చోదిమెళ్ళ శేషు, రాజబాబు, చేబత్తిన వంశీ, బేతాళ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం మంత్రి సవిత.**

**గోరంట్ల, పెన్ సత్తా, మార్చి 18:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత తెలిపారు. సత్యసాయి జిల్లా లోని గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ, స్వాములపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత రైతుల వద్దకే స్వయంగా వెళ్ళి, ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ఆరా తీశారు. ఇంటింటికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి, పంటల స్థితిగతులు, సాగు సమస్యలు, నీటి సదుపాయాలు, ఎరువుల లభ్యత, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై అవగాహన కల్పిస్తూ, అన్నదాత సుఖీభవ సహా వివిధ సబ్సిడీలు, ఆర్థిక సహాయాల గురించి వివరించారు. రైతు కుటుంబాలకు సంబంధిత కరపత్రాలను అందజేసి, ప్రభుత్వ హామీలను సకాలంలో అమలు చేయడంలో కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో రైతాంగ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతగా కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతన్న మీకోసం వంటి కార్యక్రమాల ద్వారా రైతుల సమస్యలను గుర్తించి, వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. కృష్ణా జలాలను హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం, మడకశిర ప్రాంతాలకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కోకో రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహాకారం అందిస్తుంది.

**దెందులూరు, పెన్ సత్తా, మార్చి 18:** కోకో రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ, కోకో పంటను లాభదాయకంగా మార్చేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం, దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కోకో రైతులకు సబ్సిడీ పై ప్లాస్టిక్ ట్రేలు, టార్పాలిన్లు, చెక్క బల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించి కోకో రైతులకు అందజేశారు. రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఏలూరు జిల్లాలో కోకో సిటీని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ప్రత్యేకంగా ఈ కోకో సిటీని దెందులూరు నియోజకవర్గానికి కేటాయిస్తూ నియోజకవర్గం లోని కోకో రైతులకు మరింత లాభదాయక పంటలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఎంతో గర్వకారణం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.





# దివ్యాంగ శక్తి పథకం దివ్యాంగుల సంక్షేమానికి మరో మెట్టు చింతమనేని






**దెందులూరు, పెన్ సత్తా, మార్చి 18:** దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగుల సంక్షేమానికి తోడ్పడుతూ, వారిలో ఆత్మ స్థైర్యాన్ని మరింత నింపుతూ కూటమి ప్రభుత్వం వారికి మరింత అండగా నిలిచింది. దేవుడు మనిషికి ఏదైనా లోపాన్ని ఇస్తే, వారిలో కచ్చితంగా అంతకు మించిన మరో నైపుణ్యాన్ని కూడా ప్రసాదిస్తాడు. మీలో ఉన్న ఆ నైపుణ్యాన్ని వెలికితీయండి కూటమి ప్రభుత్వం మీ సంక్షేమానికి మరింత అండగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి. పెదవేగి మండలం దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయం వద్ద దివ్యాంగశక్తి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తూ ఏర్పాటు చేసిన తొలి బస్సు కు జెండా ఊపి ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని. దెందులూరు నియోజకవర్గంలో ప్రతి నెల 4,697మంది దివ్యాంగులకు ఫించన్లు రూపేణ రూ.2 కోట్ల 88 లక్షల 36 వేల రూపాయలను ప్రతి నెల ఒకటవ తేదీన వారి ఇంటి వద్దకే ఇచ్చి దివ్యాంగులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం. రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సుపరిపాలన అందిస్తుందని, వాటిలో భాగంగానే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ఈరోజు దివ్యాంగ శక్తి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని దీనిద్వారా దివ్యాంగుల సంక్షేమానికి, వారిలో ఆత్మ స్థైర్యాన్ని మరింత పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో దోహద పడిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ నాడు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించిన దివ్యాంగ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది దివ్యాంగులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారని, వారితోపాటు వారి సహాయకులకు సైతం వెరసి మొత్తం రాష్ట్రంలో 12.76 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా రూ.207 కోట్ల రూపాయలతో భారీ సబ్సిడీని అందించడం జరుగుతుందని, ప్రభుత్వ ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఈరోజు నుంచి దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని, బస్సు ఎక్కిన తరువాత తమ గుర్తింపు కార్డును చూపి జీరో టికెట్ను పొందవచ్చని తెలిపారు.

అదే విధంగా దెందులూరు నియోజకవర్గం లోని దివ్యాంగుల కొరకు శనివారం నాటి నుంచి దెందులూరు లోనీ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా నియోజకవర్గస్థాయి సదరం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి వారి వైకల్య శాతాన్ని నిర్ధారిస్తూ సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని, తద్వారా వారికి రాబోయ్ రోజుల్లో ఫించన్లు కూడా మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గారపాటి రామసీత, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొప్పనసుధ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, వడ్డీ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు మోరు శ్రావణి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, పెదవేగి ఎంపీడీఓ నాగేంద్ర కుమార్, మండల పార్టీల అధ్యక్షులు మరడాని రవి, నంబూరి నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, క్లస్టర్ ఇంచార్జ్ గుత్త అనిల్, సొసైటీల అధ్యక్షులు తాత సత్యనారాయణ, గారపాటి కొండయ్య చౌదరి, కొనకళ్ళ శివమణి, డా.పసుమర్తి మధు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గుడిపూడి రేవతి, మహిళా విభాగం నాయకురాలు వడ్డీ వాసవి దేవి, జనసేన నాయకులు గరికపాటి చంటి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పసుపులేటి భార్గవ్, కూటమి నాయకులు మంచినేని శ్రీనివాస్, ఇప్పిలి వెంకటేశ్వరరావు (వై.వి.ఆర్), కమ్మ శివరామ కృష్ణ, మన్నె శ్రీనివాసరావు, చేకూరి భగవాన్, నక్కలపూడి సురేష్ బాబు, సహా పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# వెన్నెలపాలెంలో వైభవంగా నూకాలమ్మ జాతర.

**భక్తుల కోలాహలం మధ్య ఎమ్మెల్యే బండారు దంపతుల ప్రత్యేక పూజలు.**

**పరవాడ, పెన్ సత్తా, మార్చి 18:** మండలం లోని వెన్నెలపాలెం గ్రామంలో నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేడుకగా జరిగింది. ఆధ్యాత్మిక చింతనతో పాటు రాజకీయ ప్రముఖుల కలయికతో ఈ జాతర ప్రత్యేకతను సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తన సతీమణి మాధవీలత తో కలిసి అమ్మవారిని దర్శించుకుని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన మండల ఇన్చార్జి పంచకర్ల ప్రసాదరావు, జనసేన రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, సర్పంచులు బొద్దపు శ్రీనివాస్ కాసులు, మోటూరు సన్యాసి నాయుడు, పంచకర్ల మణికంఠ, వెన్నెల నరసింహారావు, వర్రి పరదేశి నాయుడు, టిడిపి యువ నేత మేడిశెట్టి బాలాజీ నాయుడు తదితరులు నూకాలమ్మతల్లిని దర్శించుకున్నారు.జాతరలో భాగంగా ఆలయ ప్రాంగణంలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనను ఎమ్మెల్యే బండారు, పంచకర్ల ప్రసాదరావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో ప్రజలు అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మాజీ ఉపసర్పంచ్ వెన్నెల అప్పారావు, పయిల ప్రసాద్, భోజంకి అప్పల నాయుడు, వెన్నెల గిరి, వాసిరెడ్డి ఈశ్వరరావు, లోకిరెడ్డి సన్యాసి నాయుడు (అభి), వెన్నెల సన్యాసి రావు, పైల అప్పల నాయుడు జూనియర్, పైల వరలక్ష్మి, గొంప మారు నాయుడు, బండారు వీరునాయుడు, బండారు నర్సింగరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సమన్వయంతో జాతరను జయప్రదం చేశారు.







# నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ పయిల దంపతులు.

**పరవాడ, పెన్ సత్తా, మార్చి 18:** గ్రామంలో వేంచేసి ఉన్న భక్తుల కొంగుబంగారం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మండలం ఎంపీపీ పయిల వెంకట పద్మ లక్ష్మి దంపతులు, సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, మాజీ సర్పంచ్ పయిల అప్పారావు దంపతులు, ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, వర్రీ హరి, పయిల పైడంనాయుడు, చీపురుపల్లి శ్రీను, గండి వాసు తదితరులు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లడుతూ అమ్మవారి చల్లని చూపు ఈ గ్రామ ప్రజలమీద, ఈ ప్రాంతం మీద ఉండాలని, అందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు తెలిపారు.



# మందుగుండు సామాను తయారీ, నిల్వ, వినియోగం చట్ట విరుద్ధం.

**విజయనగరం, పెన్ సత్తా, మార్చి 18:**ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, అక్రమంగా మందుగుండు సామాను తయారీ, నిల్వ, వినియోగం చేయుట పూర్తిగా చట్ట విరుద్ధమని తెలియజేశారు. 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలందరికీ 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ, ఆర్.వి.ఆర్.కే.చౌదరి ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు వంటి చర్యలు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలిగించే ప్రమాదకర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నదన్నారు. అందువలన, మీ పరిసరాలలో ఎక్కడైనా, ఎవరైనా అక్రమంగా మందుగుండు సామాను తయారు చేస్తున్నా, నిల్వ ఉంచుతున్నట్టు సమాచారం తెలిస్తే వెంటనే విజయనగరం 1 పట్టణ పోలీస్ స్టేషన్నుకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు. సమాచారం ఇవ్వవలసిన ఫోన్ నెంబర్ 9121109419. అక్రమంగా మందుగుండు సామాను తయారు చేయుట లేదా కలిగి ఉండుట పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడుట మన అందరి బాధ్యత కావున, ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా పోలీసులకు సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



# దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్







**మద్దిలపాలెం, పెన్ సత్తా, మార్చి 18:** డిపోలో జరిగిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం దివ్యాంగులతో మద్దిలపాలెం డిపో నుంచి వాల్తేర్ డిపో వరకు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, రామకృష్ణ బాబు, కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఆర్టీసీ పెద్దలు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్ల సహకారం అందించాలి.

- వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో కూటమి ప్రభుత్వం.
- బ్యాంకర్లతో సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




**రావులపాలెం, పెన్ సత్తా, మార్చి 18:**వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు మద్దతునిస్తూ, బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన పీడీ.డిఆర్ డివో.రాంబాబు, ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్, ఎల్డిఎం వర్మ,డి ఎల్ డిఓ ఓరాజేశ్వరరావు, ఆకుల రామకృష్ణ,రావులపాలెం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఆత్రేయపురం ఎంపీడీవో రామన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ క్రెడిట్ సౌకర్యాలను విస్తరించేందుకు బ్యాంకర్ల సమావేశం, సంయుక్త మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు, ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరీ ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, డ్వాక్రా సంఘాల మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఎంఎంస్ఎంఈలకు ప్రొత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలమన్నారు. వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో కూటమి ప్రభుత్వం ముందు కెళు _ందన్నారు.

# సాగులో మెళకువలు నేర్చుకుందాం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుందాం

**రైతులతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి.**







**దెందులూరు, పెన్ సత్తా, మార్చి 18:**రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం దెందులూరు గ్రామంలో పర్యటించి, రైతులకు కూటమి ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను స్వయంగా వివరించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, రైతు సమస్యలను పరిష్కరించి, రైతుల సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20 వేల రూపాయలను పెట్టుబడి సాయంగా అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుందన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి

- ప్రకృతి లో ఒక రోజు కార్యశాల అవశరం.
- మన జీవవైవిధ్యాన్ని మనమే పరిశీలించి కాపాడుకోవాలి.
- ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం.
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ.

**విజయనగరం, పెన్ సత్తా, మార్చి 18:**ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం గొల్జాం ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం ప్రధాన ఉపాధ్యాయులు జి సుదర్శనం అధ్యక్షతన ఎపి నేషనల్ గ్రీన్ కార్ప్స్ నేతృత్వంలో ప్రకృతి లో ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతిలో ఒక రోజు కార్యశాలలో పాల్గొనడం అవశరం అన్నారు. మన జీవవైవిధ్యాన్ని మనమే పరిశీలించి కాపాడు కోవాలి అని కోరారు. ప్రస్తుతం శీతోష్ణస్థితి వేడెక్కడం వల్ల కలిగే నష్టం అధిగమించడానికి ప్రతి విద్యార్థి పది మొక్కలు నాటి పెంచడం అవసరం అన్నారు. తులసి నేచరల్స్ ప్రతినిధి సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని వివరించారు. రసాయన క్రిమి సంహారకాలు, రసాయన ఎరువులు, రసాయన కలుపు తీత మందులు వినియోగించడం వల్ల భూమి, నీరు విషమయ మై సమస్త జీవరాశికీ నష్టం ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తులసి నేచరల్స్ తూర్పాటి సత్యన్నారాయణ, మేంగొమేన్ అప్పాజీ నేతృత్వంలో మొక్కలు నాటారు. జెవి రత్నం నేతృత్వంలో పిచ్చుకల గూళ్ళు, నీటి పాత్రలు, పక్షులకు ఆహారం కోసం పాత్రలు తయారు చేయడం నేర్పించారు. ఎపి ఎన్ జి సి విజయనగరం జిల్లా సమన్వయకర్త బి వేణు ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న తోటలో వృక్షాలు, మొక్కలు, జీవజాతులు (ఫ్లోరా, ఫానా ) పరిశీలించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# పనుల జాప్యంపై కలెక్టర్ కు ఫిర్యాదు



**బాపట్ల,పెన్ సత్తా,మార్చి 18 :** నిధులు మంజూరై నెలలు గడుస్తున్న పనులు ప్రారంభించడంపై స్థానిక అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఫిర్యాదు చేశారు.బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం,బుర్రావారిపాలెంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఆయన బుధవారం కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని అందజేశారు.బుర్రావారిపాలెంలో రక్షిత మంచినీటి చెరువు అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు.ఆ గ్రామ పంచాయతీలోని పలు వీధుల్లో సరైన రోడ్లు,మురుగు కాలువలు,వీధి దీపాల సదుపాయాలు లేవని,ప్రజా మరుగుదొడ్లను నిర్మించడంపై నిధులు కేటాయించాలని కోరారు.గతంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఎంపీ గ్రాంట్స్ కింద ఇచ్చిన రూ.30 లక్షల్లో రూ.16 లక్షల పనులు మాత్రమే చేయించి,మిగిలిన రూ.14 లక్షల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని,ఆ పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.మంచినీటి చెరువు వాలు రివిట్మెంట్ కోసం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా శుద్ధి జలాల ఫండ్ రూ.30 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని,ఆ నిధులతో చేయాల్సిన పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.కేశనవారిపాలెం గ్రామంలో జల్ జీవన్ పథకం క్రింద రూ.12 లక్షల నిధులు మంజూరై ఉన్నాయని వెంటనే ఆ పనులు కూడా ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద మంజూరు చేసిన రూ.33 లక్షల నిధులను పంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.పంచాయతీ భవనం నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని కేశన శంకరరావు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్,జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య,ఉల్చి సురేష్ తదితరులు ఉన్నారు.

# సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాన్ని వెంటనే ఆపాలి

- వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం
- మహ్మద్ పాషామియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమం
- అమెరికా కుట్రలో బాగమే ఆఫ్ఘాన్ పై పాకిస్తాన్ దాడులు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ,పెన్ సత్తా,మార్చి 18 :**అలీన విధానంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచశాంతికి మరియు ఇరాన్ పై విధించిన ఆంక్షలు ఎత్తివేతకు చొరవ చూపాలని డిమాండ్.ఇరాన్.పై.అమెరికా-ఇజ్రాయెల్ గత 19 రోజులుగా సాగిస్తున్న సామ్రాజ్యవాద విస్తరణ ఆదిపత్య దురాక్రమణ దాడులతో కూడిన యుద్ధాన్ని మరియు అమెరికా కుట్రలో బాగంగా మంగళవారం రోజు ఆఫ్ఘాన్ పై పాకిస్థాన్ జరిపిన దాడులను జవహర్ నగర్ జీహెచ్ఎంసి పరిధిలో గల వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు తీవ్రంగా ఖండించారు. జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పశ్చిమాసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 2026, మార్చ్-18, చెన్నాపూర్, దేవేందర్ నగర్ లో ఆ సంస్థ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో

ఇరాన్,వెనుజులా దేశాలపై అమెరికా కుంటిసాకులు చూపి, ఇజ్రాయెల్ తో కలిసి దురాక్రమణ దాడులకు పాల్పడడాన్ని సిపిఎం శివన్నారాయణ తీవ్రంగా ఎండగట్టారు.ప్రపంచంలోనే బెస్ట్ నెంబర్ వన్ ఫ్రెండ్ అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ అని చెప్పుకొన్న భారత ప్రధాని నరేంద్రమోదీ,యుద్ధ నివారణకు చొరవ చూపాలని ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్ చేశారు. భారత్,పాకిస్థాన్ యుద్ధాన్ని తాను చెప్పితేనే ఆగిందని అంటున్న ట్రంప్ కు, ప్రధాని నరేంద్రమోడీ కూడ ఇరాన్ పై ట్రంప్, నేతన్యాహు సాగిస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేయకపోవడాన్ని ఐ.ఎఫ్.టి.యు. శివబాబు తప్పుపట్టారు. అమెరికా పెత్తందారీ తనానికి భారత ప్రభుత్వం లొంగి పోయిందని, బాంచేన్ దొరా నీ కాళ్ళు మొక్కుతా అనే స్థితికి ట్రంప్ కు పాదాక్రాంతం అయ్యారని మోదీపై ముస్లిం కమిటీ మహ్మద్ పాషామియా మండిపడ్డారు. ఆయా దేశాల్లో అంతర్యుద్ధాలను స్రుష్టంచడం, ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు నిర్వహించి, ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూలదోయడం, తనకు అనుకూలమైన ప్రభుత్వ పాలకులకు పగ్గాలు అప్పగించడం, తద్వారా ఆ దేశాల వనరులను, కారుచౌకగా మానవ శ్రమను కొల్లగొట్టడం యుద్ధోన్మాది అమెరికా నైజాం అని,అమెరికా దాని నాటో కూటమి దేశాలు, ఐక్యరాజ్యసమితి దశాబ్దాల తరబడి విధిచిన ఆంక్షలతో ఇరాన్ ప్రజలు సరైన ఆహారం, విద్య, వైద్యం, ఉపాధి లేక తల్లడిల్లుతున్నారని పిడిఎం చంద్రమౌళి తెలియజేస్తూ, ఆదివాసి, దళితులు, ఇతర మైనారిటీ వర్గాలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తుల చర్యలను ఎండగట్టారు. ఆఫ్ఘాన్, లిబియా, ఇరాక్, లెబనిన్, సోమాలియా, సిరియా, వెనుజులాను అస్థిర పరిచిన అమెరికా సామ్రాజ్యావాది, నేడు ఇరాన్ ను లొంగ దీసుకోవడానికి ఇజ్రాయెల్ తో అన్నిరకాల బారీ విద్వాంస, సైనిక దాడులలో వేలాదిమంది చిన్నపిల్లలను, మహిళలను పొట్టన పెట్టుకుంటున్నదని ముస్లిం కమిటీ టి.కాలేషా ఆవేదన చెందారు. తమ మాట వినని దేశాల రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ, స్వాతంత్రాలను కాలరాచేలా, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను సహితం కాలరాచి, ఐఎంఎఫ్, ప్రపంచబాంకు లాంటి ఆర్థిక సంస్థలచే అప్పులకు బలిచేయడం, ఆతర్వాత తమ పెద్దన్న పోలీసు పాత్రను గుర్తించని దేశాలను శక్తివంతమైన సైనిక చర్యలకు గురిచేయడాన్ని ఎమ్మార్పీఎస్ వడ్డెపల్లి శివ తీవ్రంగా ఆక్షేపించారు. తన ఆధిపత్యానికి సవాలుగా నిలిచిన రష్యా, చైనాను నిలువరించడానికి సుంకాల పేరుతో కట్టడి చేయడం దుర్మార్గం అని, ప్రపంచ మార్కెట్ ను తన గుప్పిట బందించటానికి ఎదురౌతున్న సవాళ్ళకు మూడవ ప్రపంచ దేశాలను యుద్ధం పేరుతో భయపెట్టి,ఆయుధాల వ్యాపారాన్ని కొనసాగించే లక్ష్యంలో బాగంగా ఒప్పందాల పేరిట ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని కాలరాస్తున్న అమెరికా చర్యలను పిఓడబ్ల్యూ (విముక్తి) పెర్క సునీత ఎత్తిచూపారు. అమెరికా జర్నలిస్టులపై రాడికల్ ఫెలోస్, ఇరాన్ సపోర్టెడ్ గూన్స్ అని ట్రంప్ చేస్తున్న బెదిరింపు ప్రకటనలను కవి, రచయిత, ప్రజాకళాకారుడు ఎస్.కె.మీరా తీవ్రంగా ఖండిస్తూ, ఇప్పటికైన ప్రపంచ పౌర సమాజం ప్రపంచ పెట్టుబడిదారి అంతర్గత విస్తరణను తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. సమానత్వం, స్వయం ప్రతిపత్తి విలువల కొరకు పోరాడుతున్న ఇరాన్ లాంటి దేశాలకు మద్దతుగా నిలబడుదామని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక తుమ్మరాణి పిలుపునిచ్చారు. వీటో అధికారం కలిగిన దేశాలలో భారత్ ఇరాన్ దాడులపై మాత్రమే స్పందించడం విదేశాంగ అలీన విధాన స్ఫూర్తికి విరుద్ధం అని, ఇలాంటి ద్వంద, లొంగుబాటు విధానాలను అనుసరిస్తున్న పాలకుల తీరును ఎండగట్టి, అంతర్జాతీయ సమాజం మొత్తం మానవత్వాన్ని ఎత్తిపట్టాలని ముస్లిం కమిటీ సైయద్ కోరారు. యుద్ధం వలన ప్రపంచ మానవ మనుగడ ప్రమాదంలోకి నెట్టివేయబడి, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఆత్మహత్యలు, అప్పులకు గురౌతున్నారని సైయద్ ముబషీర్ అబ్బు గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెరిగే డీజిల్ పెట్రోల్ ధరలు వలన బంగ్లాదేశ్, శ్రీలంక, నేపల్ లాంటి దేశాలలో తలెత్తిన పరిస్తితులు, భారత్ లో కూడా సంభవించవచ్చు అనే ఆందోళన ప్రజలలో నెలకొందని, ఒకవేల అలాంటి పరిస్థితే ఉత్పన్నమయితే దానికి నైతిక బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన పలువురు నేతలు ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈపై కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జవహర్ నగర్ చైర్మన్ కొలిపాక సాయికిరణ్, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మహ్మద్ మథీన్, ఇస్మాయిల్, ఇమ్రాన్, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవంలో మండల స్థాయి చదరంగం పోటీలు



**అచ్యుతాపురం, పెన్ సత్తా, మార్చి 18 :** కొండకర్ల గ్రామంలో ఉగాది ఉత్సవం సందర్భంగా మండల స్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు. హేమాగ్ని ఆన్లైన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో బుధవారం సుమారు 20 మంది పాల్గొన్నారు. అనకాపల్లి కి చెందిన కే తేజ మంచి ప్రతిభ కనబరిచి పోటీలో ముందుకు దూసుకుపోతున్నారు. తిమ్మరాజుపేట నుంచి వచ్చిన సీనియర్ ఆటగాళ్లు మంచి పోటీని ఇచ్చి గురువారం జరగబోవు ఫైనల్స్ నందు స్థానం సంపాదించారు. ఉగాది సందర్భంగా ఈ చదరంగం పోటీలు గ్రామంలో ఆసక్తి కలిగిస్తున్నాయి. వివిధ వయోదశల వారు పాల్గొంటూ, మంచి పోటీలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవం గ్రామీణ యువతకు క్రీడాంగణంలో అవకాశాలను కల్పిస్తోంది.

## బాపట్లలో ఘనంగా ' దివ్యాంగ శక్తి ' పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు






**బాపట్ల,పెన్ సత్తా,మార్చి 18 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' దివ్యాంగ శక్తి ' పథకాన్ని బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బాపట్ల పాత బస్టాండ్ నుంచి దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.బాపట్ల నుండి పిట్టలవానిపాలెం వరకు ప్రయాణించిన ఆయన,బస్సులో దివ్యాంగుల పక్కన కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తొలుత బాపట్ల పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దివ్యాంగుల కోసం కేటాయించిన బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.....రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ బుధవారం మంగళగిరి నుండి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ప్రయాణించి ఈ పథకానికి అంకురార్పణ చేశారన్నారు.వారి స్ఫూర్తితోనే బాపట్లలో మేము ఈ వినూత్న కార్యక్రమానికి చేపట్టామని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.వారికి సామాజిక భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పించేందుకు ఈ ' దివ్యాంగ శక్తి ' పథకాన్ని ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే సామాన్యుడిలా దివ్యాంగులతో కలిసి బాపట్ల నుంచి పిట్టలవానిపాలెం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఆయన ప్రయాణం పొడవున దివ్యాంగుల పక్కన కూర్చుని వారి సాధకబాధకాలను,ప్రభుత్వం నుంచి వారు ఆశిస్తున్న సాయం గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు." ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది.మీకు వచ్చే సమస్యలను నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు.ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు ప్రతి దివ్యాంగుడికి అందేలా చూస్తాం. " అని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే తమతో కలిసి ప్రయాణించడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్,టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ,బాపట్ల మునిసిపల్ కమీషనర్ జీ రఘునాథరెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బీజేపీ పట్టణ అధ్యక్షులు బ్రంహ్మాండం బాలనారాయణ,టీడీపీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు,టీడీపీ,జనసేన నాయకులు,ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ సత్తా

# ఎడిటోరియల్

## ఆర్థిక మాంద్యం తప్పదా?

పశ్చిమ ఆసియాలో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరోసారి కుదుపునకు గురవుతోంది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో నెలకొన్న ప్రతిష్టంభన కేవలం ప్రాంతీయ ఉద్రిక్తత మాత్రమే కాదు, అది గ్లోబల్ ఎనర్జీ సంక్షోభానికి ప్రధాన హేతువుగా మారుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య కొనసాగుతున్న పోరు అంతర్జాతీయ చమురు మార్కెట్‌ను అతలాకుతలం చేస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో బ్యారెల్‌కు 60 డాలర్లుగా ఉన్న ముడిచమురు ధర, సోమవారం నాటికి ఏకంగా 120 డాలర్లకు చేరుకోవడం ఆందోళనకరం. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ధరలు రెట్టింపు కావడం, 2022 నాటి రష్యా- ఉక్రెయిన్ యుద్ధం సృష్టించిన ప్రకంపనలను గుర్తుకు తెస్తోంది. ఇరాన్, ఒమన్ దేశాల మధ్య కేవలం 33 కిలోమీటర్ల వెడల్పున్న ఈ సన్నని జలమార్గం గుండానే ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలో 20 శాతం సాగుతుంది. ప్రస్తుతం ఇక్కడ ఏర్పడిన అడ్డంకుల వల్ల కువైట్, ఇరాక్, యుఎఇ వంటి దేశాలు తమ చమురు ఎగుమతులను నిలిపివేయాల్సి వచ్చింది. సౌదీ అరేబియాకు చెందిన అరామ్‌కో సంస్థ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో సరఫరా చేయలేకపోతోంది. గ్యాస్ సరఫరాకు గ్రహణం చమురుతోపాటు ఎల్ఎన్‌జి సరఫరాపై కూడా నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జి ఎగుమతి కేంద్రమైన ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ ప్లాంట్‌పై డ్రోన్ దాడులు జరగడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఫలితంగా ఒక్క వారంలోనే గ్యాస్ దిగుమతులు 26% పడిపోయాయి. వేసవి సమీపిస్తున్న తరుణంలో ఆసియా దేశాలకు, నిల్వలు పెంచుకోవాల్సిన ఐరోపా దేశాలకు ఇది పెద్ద దెబ్బ. అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు గ్యాస్ కొరతను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, సరఫరా గొలుసు తెగిపోవడంతో అవి ఎంతవరకు సఫలమవుతాయో వేచిచూడాలి. భారత్ తన చమురు అవసరాల్లో దాదాపు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్నది. చమురు ధరలో ప్రతి 10 డాలర్ల పెంపు మన దేశ దిగుమతి బిల్లుపై సుమారు 12 నుండి 15 బిలియన్ డాలర్ల భారాన్ని మోపుతుంది. దీనివల్ల పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడుతుంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి. ద్రవ్యోల్బణం పెరిగితే వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఉండదు. చమురు ధరలు పెరిగితే స్టాక్ మార్కెట్లు కుదేలవడం సహజం. ఈ యుద్ధం మొదలైనప్పటి నుండి భారత సెన్సెక్స్ సుమారు 5,100 పాయింట్లు నష్టపోవడం పెట్టుబడిదారుల్లో ఉన్న భయాందోళనలకు నిదర్శనం. కంపెనీల నిర్వహణ వ్యయం పెరగడం వల్ల వాటి లాభాలు తగ్గుతాయి, తద్వారా షేర్ల ధరలు పడిపోతాయి. అయితే, గతంలో సంభవించిన యుద్ధాలు, మహమ్మారుల నుంచి మార్కెట్లు పుంజుకున్న చరిత్ర ఉంది. అందుకే ఇన్వెస్టర్లు ఆందోళనతో పెట్టుబడులను ఉపసంహరించుకోకుండా ఓపిక పట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

హర్మూజ్ జలసంధి తెరుచుకోవడంపైనే ప్రపంచ ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉంది. యుద్ధం త్వరగా ముగిస్తే ధరలు 65 డాలర్లకు దిగిరావచ్చు, లేదంటే 150 డాలర్లకు చేరినా ఆశ్చర్యం లేదు. అంతర్జాతీయ సమాజం సమష్టిగా స్పందించి ఈ ఉద్రిక్తతలను తగ్గించకపోతే, ప్రపంచం మరో భారీ ఆర్థిక మాంద్యంలోకి జారుకునే ప్రమాదం ఉంది. చమురు అవసరాల కోసం గల్ఫ్ దేశాలపై ఎక్కువగా ఆధారపడే భారత్, చైనా వంటి దేశాలకు ఈ పరిస్థితి కత్తిమీద సాములా మారింది. అయితే, భారత ప్రభుత్వం దౌత్యనీతిని ప్రదర్శించి ఇరాన్ పాలకులతో జరిపిన చర్చలు కొంత ఫలితాన్నిచ్చాయి. భారత్‌ను మిత్రదేశంగా పరిగణిస్తూ హర్మూజ్ గుండా భారత నౌకలను అనుమతించడం కొంత ఊరటనిచ్చే అంశం. అయినప్పటికీ, భవిష్యత్తులో యుద్ధ తీవ్రత పెరిగితే ఈ వెసులుబాటు ఎంతవరకు కొనసాగుతుందన్నది సందేహమే. చమురు సంక్షోభం కేవలం పెట్రోల్, డీజిల్‌కే పరిమితం కాలేదు. గ్యాస్ కొరత, ఎరువుల ధరల పెరుగుదల భారత పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా దేశంలో వంటగ్యాస్ కొరత కనిపిస్తుండటం సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. గ్యాస్ ఏజెన్సీల ముందు కనిపిస్తున్న బారులు దేనికి సంకేతం? బ్లాక్ మార్కెట్ ముఠాలు ఈ అస్తవ్యస్త పరిస్థితిని సొమ్ము చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇంకా చక్కబడలేదు. రష్యా, వెనెజువెలా వైపు భారత్ చూపు.. ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి భారత్ ఇప్పుడు రష్యా, వెనెజువెలాల వైపు మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి చమురు దిగుమతులపై అమెరికా తన అభ్యంతరాలను పక్కనబెట్టడం గమనార్హం. వెనెజువెలాలో చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా, అక్కడ నెలకొన్న రాజకీయ అస్థిరత, చమురు శుద్ధిలో ఉన్న సాంకేతిక ఇబ్బందులు భారత్‌కు సవాల్‌గా మారాయి. ఈ గందరగోళానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొండివైఖరే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధం వల్ల తలెత్తే పరిణామాలను అంచనా వేయకుండా, ఆధిపత్య పోరులో భాగంగా దాడులకు దిగడం అమెరికా స్వయంకృతాపరాధమే. ఇరాన్‌లో మార్పు కోసం అమెరికా వేసిన ఎత్తుగడలు ఫలించకపోగా, యుద్ధం మరింత కాలం కొనసాగేలా కనిపిస్తోంది. అంతర్జాతీయ శక్తి సంస్థ (ఐఇఎ) అత్యవసర నిల్వల నుంచి చమురును విడుదల చేసినప్పటికీ ధరలు 100 డాలర్ల మార్కును దాటాయి. యుద్ధం ముగిసి, సరఫరా వ్యవస్థలు పునరుద్ధరించబడే వరకు ప్రపంచానికి ఇంధన గండం పొంచే ఉంటుంది. అగ్రరాజ్యాలు తమ పంతాలను వీడి శాంతి మార్గంలో పయనించకుంటే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోలేని దెబ్బ తినడం ఖాయం.

# బ్లడ్ షుగర్ కంట్రోల్‌కు కొత్త ట్రిక్!

రోజుకు ఒక్కసారి వ్యాయామం కంటే రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ నడవాలని మనందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా భోజనం చేసిన తర్వాత కాసేపు నడవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయని వైద్యులు కూడా చెబుతుంటారు. తాజాగా వెలువడిన ఒక పరిశోధన మన పాత నమ్మకాలను సవాలు చేస్తోంది. రోజంతా కూర్చుని పని చేసే వారికి కేవలం ఒక్క అరగంట నడక కంటే.. మధ్య మధ్యలో చేసే ఒక చిన్న కదలిక అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని ఈ అధ్యయనం తేల్చి చెప్పింది. ఏడు ఎనిమిది గంటల పాటు కుర్చీకే పరిమితం అయ్యేవారు తమ రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి జిమ్‌కు వెళ్లాల్సిన పనిలేదు, కిలోమీటర్ల కొద్దీ నడవాల్సిన అవసరం లేదు. కేవలం కొన్ని సెకన్ల పాటు చేసే ఆ వ్యాయామం మీ మెటబాలిజంను, మెదడు ఆరోగ్యాన్ని పూర్తిగా మార్చేస్తుంది. ఇంతకీ నడక కంటే శక్తివంతమైన ఆ వ్యాయామం ఏంటి? నిపుణులు సూచిస్తున్న ఆ 'ఎక్సర్‌సైజ్ స్నాక్స్' రహస్యం ఏంటో .



స్క్వాట్స్ ఎందుకు.. న్యూయార్క్ టైమ్స్ బెస్ట్ సెల్లింగ్ రచయిత, ప్రముఖ ఇంటర్నల్ మెడిసిన్ ఫిజీషియన్ డాక్టర్ ఆస్టిన్ పెర్ల్‌ముట్టర్ తాజాగా ఒక ఆసక్తికరమైన అధ్యయనాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. అధిక బరువు ఉన్న పురుషులపై జరిపిన ఈ పరిశోధనలో.. రోజులో ఒకసారి సుదీర్ఘంగా నడవడం కంటే, రోజంతా చిన్న చిన్న విరామాలలో బాడీ వెయిట్ స్క్వాట్స్(గుంజీలు) చేయడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ చాలా మెరుగ్గా అదుపులోకి వచ్చాయని తేలింది. ముఖ్యంగా గ్లూకోజ్ స్పైక్స్ పెరగకుండా నిరోధించడంలో స్క్వాట్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ అధ్యయనం కోసం పాల్గొన్న వ్యక్తులను నాలుగు గ్రూపులుగా విభజించారు. సుమారు 8.5 గంటల పాటు వారు కూర్చుని ఉన్న సమయంలో.. ఒక గ్రూపు వారు అసలు కదలలేదు. రెండో గ్రూపు వారు ఒకేసారి 30 నిమిషాల పాటు నడిచారు. మూడో గ్రూపు వారు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి మూడు నిమిషాల పాటు నడిచారు. ఇక నాలుగో గ్రూపు వారు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి కేవలం పది స్క్వాట్స్ మాత్రమే చేశారు. ఈ నాలుగు గ్రూపుల రక్త నమూనాలను పరిశీలించగా.. రోజంతా ఒకేసారి నడిచిన వారి కంటే, మధ్య మధ్యలో స్క్వాట్స్ చేసిన వారిలో చక్కెర స్థాయిలు అత్యంత సమర్థవంతంగా అదుపులో ఉన్నట్లు వెల్లడైంది.

కండరాల ప్రభావం..స్క్వాట్స్ వల్ల రక్తంలో చక్కెర ఎందుకు తగ్గుతుందనే దానికి డాక్టర్ పెర్ల్‌ముట్టర్ ఒక సైంటిఫిక్ కారణాన్ని వివరించారు. మన శరీరంలోని అతిపెద్ద కండరాలైన గ్లూటియస్ మాక్సిమస్ క్వాడ్రిసెప్స్ స్క్వాట్స్ చేసినప్పుడు ఉత్తేజితం అవుతాయి. ఈ పెద్ద కండరాలు రక్తంలోని గ్లూకోజ్‌ను ఇంధనంగా వేగంగా గ్రహిస్తాయి. దీనివల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగి, చక్కెర స్థాయిలు అదుపులోకి వస్తాయి. ఒకేసారి గంటల కొద్దీ వ్యాయామం చేయడం కంటే, ఇలా కండరాలకు తరచుగా పని చెప్పడం వల్ల మెటబాలిక్ రేటు మెరుగుపడుతుంది. రోజంతా కదలకుండా కూర్చునే వారికి ఈ 'ఎక్సర్‌సైజ్ స్నాక్స్' ఒక వరం లాంటివి. ప్రతి 45 నిమిషాలకు ఒకసారి కేవలం పది స్క్వాట్స్ చేయడం లేదా కాసేపు నడవడం వల్ల శరీర మెటబాలిజం మెరుగుపడటమే కాకుండా, అది మెదడు ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. మెటబాలిజం మరియు మెదడు ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆఫీసుల్లో పని చేసే వారు లేదా ఇంట్లో ఎక్కువ సమయం కూర్చునే వారు ఈ చిన్న మార్పును అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. నడక అనేది ఎప్పటికీ మంచి వ్యాయామమే, కానీ కూర్చుని పని చేసే వారు మాత్రం మధ్య మధ్యలో లేచి కొన్ని స్క్వాట్స్ చేయడం వల్ల అదనపు ప్రయోజనం పొందుతారు. జీవనశైలిలో పెద్ద మార్పులు చేయకుండానే కేవలం పది సెకన్ల పాటు చేసే ఈ పని మీ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

# ఆరోగ్యకరమైన తీపి వెనుక అసలు నిజాలు

ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న కొద్దీ చాలా మంది తెల్ల చక్కెర వాడకాన్ని దాదాపుగా తగ్గించేస్తున్నారు. ఆ చక్కెరకు ప్రత్యామ్నాయాల వాడకానికి ఆసక్తి కనబరుస్తున్నారు. పంచదారకు బదులుగా మన భారతీయ వంటగదిలో ఎప్పటి నుంచో ఉన్న సహజసిద్ధమైన తీపి పదార్థాల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలని ప్రణాళికలు వేసుకునే వారు.. పంచదారకు ప్రత్యామ్నాయంగా రెండు రకాల పదార్థాలను ఎక్కువగా వాడుతుంటారు. ఒకటి నేరుగా చెట్టు నుంచి వచ్చే పండు అయితే, మరొకటి చెరకు రసం నుంచి తయారయ్యే సంప్రదాయ స్వీటెనర్. ఈ రెండూ ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ, వెయిట్ లాస్ విషయంలో మాత్రం వీటి ప్రభావం వేర్వేరుగా ఉంటుంది. ఒకటి తింటే ఆకలి నియంత్రణలో ఉంటుంది, మరొకటి తింటే రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇంతకీ బరువు తగ్గడానికి ఏది బెస్ట్ ఆప్షన్? ఖర్జూరం మెరుగైనదా లేక బెల్లం మేలైనదా?



ఆకలి అదుపులో.. ఖర్జూరాలను పూర్తి స్థాయి పండ్లగా పరిగణిస్తారు. వీటిలో సహజమైన తీపితో పాటు ఫైబర్ (పీచు పదార్థం), అవశ్యక ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేసి, కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఖర్జూరాలను నమలడానికి సమయం పడుతుంది కాబట్టి, ఇవి ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా పదే పదే స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. క్యాలరీలను నియంత్రించాలనుకునే వారికి ఇది ఒక గొప్ప వరం. బెల్లం అనేది చెరకు రసం లేదా తాటి రసం నుంచి తయారవుతుంది. ఇది తెల్ల చక్కెర కంటే మెరుగైనదే అయినప్పటికీ, తయారీ సమయంలో ఇందులోని పీచు పదార్థం చాలా వరకు కోల్పోతుంది. ఇందులో ఐరన్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నప్పటికీ.. ఇది రక్తంలోకి త్వరగా శోషించబడుతుంది. పీచు పదార్థం తక్కువగా ఉండటం వల్ల బెల్లం తిన్న తర్వాత కడుపు నిండిన భావన కలగదు. పైగా తిన్న కాసేపటికే మళ్ళీ ఏదైనా తీపి తినాలనే కోరికను ఇది కలిగిస్తుంది.

గ్లైసీమిక్ ఇండెక్స్..బరువు తగ్గడంలో రక్తంలోని చక్కెర ప్రతిస్పందన చాలా ముఖ్యం. ఖర్జూరాలలో ఫైబర్ ఉండటం వల్ల వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువ నుంచి మధ్యస్థంగా ఉంటుంది. ఇది స్థిరమైన శక్తిని అందిస్తుంది. కానీ బెల్లం గ్లైసీమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, అంతే వేగంగా తగ్గిస్తుంది. దీనివల్ల నీరసం రావడం, మళ్ళీ ఆకలి వేయడం వంటివి జరుగుతాయి. అందుకే వెయిట్ లాస్ డైట్‌లో ఉన్నవారు ఖర్జూరానికే మొదటి ప్రాధాన్యత ఇస్తుంటారు. ఏదైనా సరే అతిగా తింటే అనర్థమే. ఖర్జూరాలు నమలడానికి కష్టంగా, కడుపు నింపేలా ఉంటాయి కాబట్టి ఒకటి రెండు తినగానే సంతృప్తి కలుగుతుంది. కానీ బెల్లం విషయానికి వస్తే.. టీలోనో, స్వీట్లలోనో కలిపి తిన్నప్పుడు మనం ఎంత పరిమాణంలో తీసుకుంటున్నామో తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను పొందే అవకాశం ఉంది. పోషకాహార నిపుణుల ప్రకారం.. బరువు తగ్గాలనుకునే వారు రోజుకు ఒకటి లేదా రెండు ఖర్జూరాలు తీసుకోవడం మంచిది. అదే బెల్లం అయితే అర టీస్పూన్ కు మించకూడదని సూచిస్తున్నారు.

# స్ట్రాబెర్రీలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



చూడగానే నోరూరించే రంగు, తింటే తీపి మరి పులుపు కలగలిసిన అద్భుతమైన రుచి.. ఇవే ఈ పండు ప్రత్యేకత. ప్రకృతి మనకు ప్రసాదించిన అత్యంత అందమైన పండ్లలో ఇది ఒకటి. అయితే ఇది కేవలం రుచికి మాత్రమే పరిమితం అనుకుంటే పొరపాటే. స్ట్రాబెర్రీలలో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోవడం ఖాయం. గుండె ఆరోగ్యం నుంచి మెరిసే చర్మం వరకు, బరువు తగ్గడం నుంచి మానసిక ఒత్తిడిని దూరం చేయడం వరకు ఈ చిన్న పండు చేసే మేలు అంతా ఇంతా కాదు. చాలామంది దీనిని కేవలం ఐస్ క్రీములు లేదా కేకుల్లో అలంకరణ కోసం వాడుతుంటారు. కానీ ప్రతిరోజూ దీనిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో, మీ దంతాలు ముత్యాల్లా ఎలా మారుతాయో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆ ఎర్రని పండు అందించే అద్భుత ప్రయోజనాలు ఇవే. స్ట్రాబెర్రీలలో విటమిన్ ఇ, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి, వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్తప్రసరణను మెరుగుపరచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల మెదడు చురుగ్గా పనిచేయడమే కాకుండా ఏకాగ్రత కూడా పెరుగుతుంది. రక్తపోటును నియంత్రించడంలో, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో స్ట్రాబెర్రీలు అద్భుతంగా పనిచేస్తాయి. గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారికి ఇవి ఒక గొప్ప ఔషధంలా తోడ్పడతాయి.

బరువు తగ్గాలనుకునే వారికి..ప్రస్తుత కాలంలో బరువు తగ్గడం అనేది ఒక పెద్ద సవాలుగా మారింది. అలాంటి వారికి స్ట్రాబెర్రీలు ఒక మంచి ఎంపిక. వీటిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి, అదే సమయంలో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది, తద్వారా అతిగా తినడం తగ్గుతుంది. వయస్సుతో పాటు వచ్చే కంటి సమస్యలను, చూపు మందగించడాన్ని నివారించడంలో కూడా స్ట్రాబెర్రీలు సహాయపడతాయి. కంటి చూపును మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలు ఈ పండులో సమృద్ధిగా లభిస్తాయి. మెరిసే చర్మం.. స్ట్రాబెర్రీలు కేవలం ఆరోగ్యానికే కాదు, సౌందర్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అందుకే అనేక సౌందర్య సాధనాల్లో స్ట్రాబెర్రీ గుజ్జును ఉపయోగిస్తారు. ఈ గుజ్జును ముఖానికి ప్యాక్‌లా వేసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇందులోని 'ఎల్లాజిక్ యాసిడ్' చర్మంపై ముడతలు పడకుండా కాపాడుతుంది. వయస్సు పెరిగినా యవ్వనంగా కనిపించాలనుకునే వారు స్ట్రాబెర్రీని డైట్‌లో చేర్చుకోవాలి. చర్మ కణాలను పునరుజ్జీవింపజేసి, సహజసిద్ధమైన మెరుపును అందించడంలో దీనికి సాటి లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం.. చాలామంది దంతాలపై ఉండే పసుపు రంగు మరకల వల్ల ఇబ్బంది పడుతుంటారు. స్ట్రాబెర్రీలలో ఉండే 'మాలిక్ యాసిడ్' ఈ మరకలను తొలగించి, దంతాలను తెల్లగా మార్చడంలో సహాయపడుతుంది. అలాగే నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి అనేది సర్వసాధారణం అయిపోయింది. స్ట్రాబెర్రీలలో ఉండే విటమిన్ సి శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే 'కార్టిసాల్' అనే హార్మోన్ స్థాయిని తగ్గిస్తుంది. దీనివల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. అలసటను దూరం చేసి శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో స్ట్రాబెర్రీలు ఎంతగానో తోడ్పడతాయి.

# ఈసారి గుజరాత్ టైటాన్స్‌కు ఛాన్సుంది





ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ విజయవంతమైన జట్టనే చెప్పాలి. ఆలస్యంగా లీగ్‌లోకి వచ్చినా అదిరే ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నీ ఆరంభం నుంచి ఉన్న దిల్లీ, పంజాబ్‌లు తొలి కప్పు కోసం ఇంకా నిరీక్షిస్తూనే ఉన్నా.. టైటాన్స్ మాత్రం 2022లో తన తొలి సీజన్‌లోనే కప్పును ఎగురేసుకుపోయి అందరినీ ఆశ్చర్యపరిచింది. అది గాలివాటం అనడానికి అవకాశం కల్పించకుండా.. తర్వాతి ఏడాది రన్నరప్‌గా నిలిచి సత్తా చాటింది. పెద్దగా స్టార్లు లేకపోయినా.. సమష్టి ఆటతో సత్ఫలితాలు రాబడుతుంది గుజరాత్.

మూడో సీజన్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్య దూరం కావడంతో ఇబ్బంది పడ్డ ఆ జట్టు పేలవ ప్రదర్శన చేసింది. కేవలం అయిదు విజయాలతో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే నిరుడు మళ్లీ పుంజుకుని ప్లేఆఫ్స్ దాకా వెళ్లింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టైటాన్స్.. ఈ సీజన్‌లో ప్రధాన జట్లలో ఒకటి అనడంలో సందేహం లేదు. వేలంతో ఆ జట్టులో పెద్దగా మార్పులేమీ జరగలేదు. ప్రధాన జట్టు అలాగే ఉంది. కోచ్ ఆశిష్ నెహ్రా మార్గనిర్దేశనంలో గుజరాత్.. మంచి అంచనాలతోనే 2026 ఐపీఎల్‌లో బరిలోకి దిగుతోంది. మరి ఈసారి ఆ జట్టు బలాలేంటి.. బలహీనతలేంటి? తెలుసుకుందామా!

దాదాపు గత సీజన్ జట్టే కొనసాగడం టైటాన్స్‌కు అతి పెద్ద బలం. ఆటగాళ్లు బాగా కలిసిపోయారు. వేలానికి ముందు ఆ జట్టు 20 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకుంది. వేలంలో జేసన్ హోల్డర్, అశోక్ శర్మ, టామ్ బాంటన్, ల్యూక్ వుడ్, తెలుగబ్బాయి పృథ్వీరాజ్ యర్రాలను తీసుకుంది. ఈసారి తుది జట్టులో మరీ ఎక్కువ మార్పులు చేయాల్సిన అవసరం టైటాన్స్‌కు లేదు. చాలా మంది ఆటగాళ్లకు తమ పాత్రలేంటో తెలుసు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, బట్లర్‌లతో కూడిన దుర్భేద్యమైన టాప్ ఆర్డర్ టైటాన్స్‌కు గొప్ప బలం అనడంలో సందేహం లేదు. ఓపెనర్లు గిల్, సుదర్శన్... సన్‌రైజర్స్ వీరులు అభిషేక్ శర్మ, హెడ్ అంత విధ్వంసకారులు కాకపోయినా తమ నిలకడైన ప్రదర్శనతో గుజరాత్‌కు వెన్నెముకగా ఉంటున్నారు. మంచి ఆరంభాలతో ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ లీగ్‌లో అత్యుత్తమ ఓపెనింగ్ జంటల్లో వీళ్లది ఒకటి.

గత ఐపీఎల్‌లో సాయి 54.21 సగటు, 156.17 స్ట్రైక్‌రేట్‌తో ఏకంగా 759 పరుగులు సాధించాడు. ఆరెంజ్ క్యాప్‌ను అందుకున్నాడు. గిల్ 50 సగటు, 155.87 స్ట్రైక్‌రేట్‌తో 650 పరుగులు చేశాడు. ఇక మూడో స్థానంలో వచ్చే బట్లర్ 59.77 సగటు, 163.03 స్ట్రైక్‌రేట్‌తో 538 పరుగులు సాధించాడు. ఈ త్రయం మరోసారి చెలరేగితే టైటాన్స్‌కు తిరుగుండదు. సిరాజ్, హోల్డర్, రబాడ, ప్రసిద్ధ్ కృష్ణలతో ఆ జట్టు పేస్ విభాగం పదనుగా ఉంది. ప్రసిద్ధ్ గత ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్. అతడు 8.27 ఎకానమీతో 25 వికెట్లు చేజిక్కించుకున్నాడు. ల్యూక్ వుడ్ మంచి ప్రత్యామ్నాయమే. తన ఎడమచేతి వాటం పేస్‌తో అతడు టైటాన్స్ బౌలింగ్‌కు వైవిధ్యాన్ని ఇస్తాడు. రషీద్ ఖాన్, సాయికిశోర్‌లతో ఆ జట్టు స్పిన్ విభాగం కూడా ప్రభావవంతంగా ఉంది.

**బలహీనతలు**

టైటాన్స్‌కు అసలు సమస్య మిడిల్ ఆర్డర్‌తోనే. ఎప్పటిలాగే ఈసారి కూడా ఈ బలహీనత ఆ జట్టును వెంటాడుతోంది. టాప్ ఆర్డర్‌లో ఎంత స్థిరత్వం ఉందో.. మిడిల్ ఆర్డర్‌లో అంత అస్థిరత్వం ఉంది. టైటాన్స్‌కు అంత నమ్మదగ్గ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కనపించట్లేదు.

కిందటిసారి నాలుగో స్థానంలో మెరుగ్గా రాణించిన రూథర్‌ఫర్డ్‌ను వేలానికి ముందు ముంబయికి అమ్మేసింది టైటాన్స్. గ్లెన్ ఫిలిప్స్, బాంటన్‌ల్లో ఒకరిని నాలుగో స్థానంలో ప్రయత్నించవచ్చు. కానీ ఆ ఇద్దరికీ నిలకడ సమస్య ఉంది. ఫినిషర్‌గా రాహుల్ తెవాతియా తన పాత్రను సమర్థంగా పోషించలేకపోతున్నాడు. 2025లో 12.37 సగటుతో కేవలం 99 పరుగులు చేశాడు. ఈసారైనా అతడు బ్యాట్ ఝుళిపించకపోతే టైటాన్స్‌కు ఇబ్బందే.

# టెస్టుల్లో భారత జట్టు వైఫల్యాలు.. గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత జాతీయ క్రికెట్ జట్టుకు వైట్‌బాల్ క్రికెట్‌లో గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అద్భుతమైన విజయాలను నమోదు చేసింది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, 2025, 2026లలో వరుసగా టీ20 వరల్డ్ కప్‌ని కైవసం చేసుకుంది. కానీ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం భారత జట్టు ఆశించిన మేర స్థాయిలో ప్రదర్శన చేయడం లేదు. బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై మాత్రమే సిరీస్‌లు గెలిచిన భారత్, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3---0తో వైట్‌వాష్‌కు గురి కావడం, 2024- 25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీను కోల్పోయింది.. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2- 2తో డ్రా చేసుకున్నప్పటికీ.. దక్షిణాఫ్రికాతో 2- 0 తేడాతో పరాజయం పాలైంది.

టెస్టుల్లో భారత జట్టు ప్రదర్శనపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందిస్తూ.. జట్టు ప్రస్తుతం ట్రాన్సిషన్ దశలో ఉందని పేర్కొన్నారు. న్యూజిలాండ్ సిరీస్ ఆడిన జట్టు, దక్షిణాఫ్రికా సిరీస్ ఆడిన టీమ్ పూర్తిగా భిన్నం.. ఈ రెండు సిరీస్‌లను ఒకేలా చూడటం సరికాదు.. జట్టు ఫలితాల బాధ్యత నాదే.. విమర్శలు స్వాగతిస్తాను.. కానీ జట్టు మార్పు దశలో

ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. అలాగే ఇంగ్లాండ్‌లో భారత్ సాధించిన విజయాలను కూడా గుర్తు చేశారు. కాబట్టి ఒక్క సిరీస్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం తగదని గంభీర్ సూచించారు.

న్యూజిలాండ్ సిరీస్ సమయంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో ఉన్నారు.. వీరిద్దరూ 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో రోహిత్ ఫామ్‌లో లేకపోవడంతో చివరి టెస్ట్‌కు తానే తప్పుకున్నాడు.. అనంతరం టెస్ట్ జట్టుకు కొత్త నాయకత్వాన్ని ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీ, శుభ్‌మన్ గిల్ ని కెప్టెన్‌గా, రిషభ్ పంత్ ని వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. గిల్ నాయకత్వంలో ఇంగ్లాండ్‌లో జట్టు మెరుగైన ప్రదర్శన కనబర్చినప్పటికీ, స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో ఘరంగా ఓడిపోయింది.

# మానుషి స్టన్నింగ్ బ్లాక్ బికినీ మేకోవర్

ఒక రకంగా మానుషి దురదృష్ట నాయిక అని అనాలి. మానుషి సినీఆరంగేట్రం చేసే సమయంలోనే కరోనా క్రైసిస్ ముంచుకొచ్చింది. తన మొదటి పెద్ద అవకాశం వచ్చేప్పటికి కరోనా రంగ ప్రవేశం చేసి ఆశల్ని అడియాశల్ని చేసింది. తను నటించిన క్రేజీ సినిమా విడుదల కావడానికి ఏళ్లు పట్టింది. దానికి తోడు పరాజయం వెక్కిరించింది. మొత్తానికి అందాల భామల్లో అదృష్టం కలిసి రాని నటిగా మిగిలిపోయింది. అయితే మానుషి తనను తాను నిలబెట్టుకునేందుకు, స్టార్ గా లైమ్ లైట్ లో ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలు, హార్డ్ వర్క్ గురించి ప్రశంసించి తీరాలి. ఈ బ్యూటీ నిరంతరం కాంపిటీషన్ లో నెగ్గేందుకు ఇతర భామల్లానే సోషల్ మీడియాల్లో వేగంగా ఉంది. మానుషి ఇన్ స్టాలో నిరంతరం ఫోటోలను షేర్ చేస్తుంటే అవి వైరల్ గా మారుతున్నాయి. మానుషి తన బ్లాక్ బికినీ ఫోటోలను షేర్ చేసి వాటికి ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది. "నేను చాలా ఫన్నీగా ఉంటాను.. కానీ నేను మంచి లైటింగ్‌ను గౌరవిస్తాను" అని క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ వెబ్‌లో గుబులు పుట్టిస్తోంది.సాధారణంగా మోడల్స్ లేదా నటీమణుల ఫోటో షూట్లలో చాలా సీరియస్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తారు. దీనివల్ల వారు వ్యక్తిగతంగా కూడా చాలా సీరియస్ గా ఉంటారని జనం అనుకుంటారు. కానీ మానుషి ఈ క్యాప్షన్ తో సందేహాన్ని పటాపంచలు చేసింది. నేను నిజానికి చాలా సరదా మనిషిని, కానీ మంచి లైటింగ్ ఉన్నప్పుడు దాని విలువ తెలిసిన దానిగా ఇలా గ్లామరస్ పోజులు ఇస్తున్నాను! అని చమత్కరించింది. అంటే తన అందం వెనుక లైటింగ్ పాత్రను కూడా అంగీకరిస్తూ తనలోని హ్యూమర్ సెన్స్‌ను బయటపెట్టింది.



**తదుపరి చిత్రాలు - వెబ్ సిరీస్‌ల వివరాలు:**

మానుషి కెరీర్‌లో -పృథ్వీరాజ్-, -ఆపరేషన్ వాలెంటైన్-, -బడే మియాన్ చోటే మియాన్- వంటి భారీ చిత్రాలు నిరాశపరిచినా కానీ, ప్రస్తుతం కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులలో నటిస్తోంది. జాన్ అబ్రహం సరసన నటించిన టెహ్రాన్ గత ఏడాది విడుదలైంది. కానీ మానుషికి ప్లస్ కాలేదు. యాక్షన్ కామెడీ-క్రైమ్ చిత్రం -వెల్‌కమ్ టు ది జంగిల్-లో ఒక పాత్ర పోషించింది. -నో ఎంట్రీ 2-, -రేస్ 4: రీలోడెడ్-లలో కనిపించనుంది. మానుషి చిల్లర్ డిజిటల్ లోను ఎంట్రీ ఇవ్వబోతోంది. నెట్‌ఫ్లిక్స్ కోసం నిర్మిస్తున్న ఒక భారీ పీరియడ్ డ్రామా లేదా థ్రిల్లర్ సిరీస్‌లో ఆమె నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే కొన్ని ప్రముఖ ఓటీటీ సంస్థలతో టచ్ లో ఉందని సమాచారం.

**మానుషి -షైన్- అవ్వాలంటే..?**

మిస్ వరల్డ్ కావడమే మానుషికి పెద్ద గుర్తింపు, కానీ నటిగా నిలదొక్కుకోవాలంటే కొన్ని మార్పులు అవసరం. ఈ బ్యూటీ కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న చిన్న బడ్జెట్ సినిమాల్లో నటించాలి. స్టార్ హీరోల పక్కన కేవలం సాంగ్స్ కోసం కాకుండా, సందీప్ రెడ్డి వంగా లేదా సంజయ్ లీలా భన్సాలీ వంటి దర్శకుల సినిమాల్లో చిన్న పాత్రలైనా చేస్తే ఆమె లోని యూనిక్ క్వాలిటీ బయటపడుతుంది. ఫోటోషూట్లు సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను పెంచుతు న్నాయి. కానీ కావాల్సింది ఒక సాలిడ్ హిట్.. ఆ ఒక్క బ్లాక్ బస్టర్ పడితే మానుషి రేంజ్ మారిపోతుంది.



**పాయల్ రాజ్‌పుత్: పచ్చదనం మరియు సినిమాటిక్ ఆకర్షణలో చక్కదనం**

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com